# బార్టర్ సిస్టమ్ నుంచి బ్యాంకింగ్ వరకు

డీఎస్సీ ప్రత్యేకం
ఎకానమీ



**ద్రవ్యం, బ్యాంకింగ్..వస్తు మార్పిడి పద్ధతులు**

- డబ్బుతో సంబంధం లేకుండా ఒక వస్తువు ఇచ్చి మరో వస్తువు తీసుకోవడాన్ని వస్తు మార్పిడి అంటారు.
- వస్తుమార్పిడిలో ఒక వస్తువు విలువను మరో వస్తు విలువతో నిర్ణయించాలి. విలువల నిర్ణయంలో ప్రామాణికత ఉండదు.
- ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని గ్రామాల్లో పిల్లలు బియ్యం ఇచ్చి వెదురుతో చేసిన బొమ్మలు తీసుకుంటారు.
- వస్తుమార్పిడి జరగాలంటే ఇద్దరు వ్యక్తుల అవసరాలు సరిపోవాలి.

**ద్రవ్యంతో మార్పిడి**

- మార్పిడికి డబ్బు మాధ్యమంగా పనిచేస్తుంది. డబ్బును తిరిగి మళ్లీ మళ్లీ మార్పిడికి ఉపయోగించుకోవచ్చు.
- డబ్బు అందరికీ ఆమోదయోగ్యమైనప్పుడు ఇది సాధ్యమవుతుంది. ఏదైనా కొనుగోలు చేయాలనుకునేవారు డబ్బు చెల్లిస్తే సరిపోతుంది. ఏదైనా అమ్మేవారు వస్తువులకు బదులు డబ్బు తీసుకుంటారు.
- డబ్బును ఎప్పుడైనా సరుకులు సేవల రూపంలో మార్చుకోవచ్చు.
- డబ్బుకు దానంతట దానికి ఎటువంటి ఉపయోగం ఉండదు. మార్పిడిలో డబ్బు పోషించే పాత్రవల్ల అందరికి డబ్బు కావాలి.
- డబ్బు రూపంలో అప్పు తీసుకుని తిరిగి చెల్లించవచ్చు.
- వస్తు మార్పిడి విధానంలో ఉన్న లోపాలు....

1. పెద్ద వస్తువులు, చిన్న వస్తువులతో మార్పిడి సాధ్యం కాదు
2. కూరగాయలు, పాలు వంటి త్వరగా పాడయ్యే వస్తువులను వెంటనే మార్పిడి చేసుకోవాలి. ఇది అన్నిసార్లు సాధ్యంకాదు.
3. గొర్రెలు, మేకలు, బియ్యం వంటి వస్తువుల నిల్వకు సురక్షిత ప్రదేశం కావాలి.
4. వస్తు మార్పిడి చేయడానికి వస్తువులన్నీ ప్రతి సారీ బజారుకి తీసుకెళ్లాలి. దీనివల్ల రవాణా వ్యయం అవుతుంది. డబ్బు రవాణాకి అనువైనది. ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ద్రవ్య పరిణామ క్రమం**

- ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు వస్తుమార్పిడి విధానాన్ని అవలంబించారు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
- వ్యాపారం విస్తరించినప్పుడు అనేక సరుకులు కొని విక్రయించేవారు. వాటిని దూరప్రాంతాలకు రవాణా కూడా చేసేవారు.
- ఇటువంటి పరిస్థితుల్లో అన్ని సమాజాల్లో ఏదో ఒక రూపంలో డబ్బు చెలామణిలోకి వచ్చింది.
- ధాన్యం, పశువులు - పురాతన కాలంలో దీన్ని సంపదగా ఉపయోగించేవారు. అయితే దీని రవాణా నిల్వ కష్టంగా ఉండేది. వాటికి రోగాలు వంటివి సోకే అవకాశముంది.
- అరుదైన ఆకర్షణీయమైన లోహాలు - రాగి, ఇత్తడి, వెండి, బంగారం వంటి లోహాలను మార్పిడి మాధ్యమంగా ప్రజలు ఉపయోగించడం ప్రారంభించారు. ఇవి పాడవ్వవు. చిన్న చిన్న భాగాలుగా విభజించవచ్చు.
- అయితే లోహాల వినియోగంలో కొత్త సమస్యలు ఏర్పడ్డాయి.

1. మార్పిడి చేసిన ప్రతిసారి తూకం వేయవలసి వచ్చేది.
2. లోహాల నాణ్యతపై అనుమానాలు ఏర్పడేవి.

- దీనికి పరిష్కారంగా ప్రామాణికమైన బరువు, నాణ్యతలు కలిగిన నాణేలను ప్రభుత్వ టంకశాలలో తయారు చేయడం ప్రారంభమైంది.

**కొన్ని ప్రామాణిక నాణేలు**

1. రోమన్ల బంగార నాణెం - బిసెంట్
2. మౌర్యుల వెండి నాణెం - పానా

**కాగితం డబ్బు**

- ఈ వెండి, బంగారం నాణేలను భద్రపరిచే బాధ్యతను స్వర్ణకారులు, షరాఫ్ స్వీకరించారు. వీరు వ్యాపారుల వద్ద నుంచి నాణేలు స్వీకరించి, వ్యాపారులకు రసీదు ఇచ్చేవారు
- వీరికి ప్రసిద్ధి చెందిన పట్టణాల్లో శాఖలుండేవి.
- ఈ రసీదులపై ప్రజలకు నమ్మకం ఉండటం వల్ల కొత్తరకం డబ్బు ఉద్భవించింది/ పుట్టుకొచ్చింది. ఈ విధానం వల్ల కాగితపు డబ్బు లేదా హుండీలనే కొత్త విధానం అమలులోకి వచ్చింది.
- దేశంలో తొలి బ్యాంకర్లుగా గుర్తింపు పొందినవారు
  1. జగత్ సేఠ్ - బెంగాల్
  2. షా - పాట్నా
  3. అరుణ్‌జీ నాథ్‌జీ - సూరత్
  4. చెట్టియార్ - మద్రాస్
- డబ్బు పరిణామ క్రమం = ధాన్యం, పశువులు - విలువైన లోహాలు - రసీదులు, హుండీలు - కాగితపు కరెన్సీ- ప్లాస్టిక్, పాలిమర్ నోట్లు - డెబిట్, క్రెడిట్ కార్డులు
- భారతదేశంలో డబ్బును ముద్రించి పంపిణీ చేసే బాధ్యత భారతీయ రిజర్వ్‌బ్యాంక్ (ఆర్‌బీఐ)కి అప్పగించింది.

**బ్యాంకుల ఆవిర్భావం**

- 1606లో యూరప్‌లో అమ్‌స్టర్‌డామ్ ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండేది. ఇక్కడ మార్పిడికి ప్రభుత్వం ఆమోదించిన 846 రకాల బంగారు, వెండి నాణేలు ఉండేవి.
- ఈ నాణేల బరువు, నాణ్యతలపై వ్యాపారుల మధ్య అనుమానాలుండేవి. ఈ సమస్య పరిష్కారానికి అమ్‌స్టర్‌డామ్‌లోని వ్యాపారులందరూ కలిసి నగర యాజమాన్యంలో బ్యాంక్‌ను స్థాపించారు.
- ఈ బ్యాంక్ వ్యాపారం పెరిగి రెండు శతాబ్దాల పాటు విజయవంతంగా పనిచేసింది.
- ఒక వర్తకుడు తన నాణేలను బ్యాంకుకు తీసుకెళ్తే, బ్యాంక్ అతడు ఇచ్చిన నాణేల బరువు తూచి, నాణ్యతను పరిశీలించి ఒక రసీదు ఇచ్చి అతని పేరుతో ఖాతా తెరుస్తుంది.
- ఆ వ్యాపారి తనకు కావలసినప్పుడు స్వచ్ఛమైన బంగారం పొందవచ్చు. అవసరమైతే దీనిలో కొంతమొత్తం ఇంకొక వ్యక్తికి బదిలీ చేయవచ్చు.
- బ్యాంక్ నిజాయతీగా పనిచేసేవి. దీన్ని వ్యాపారులందరూ నమ్మేవారు. నాణేలకు బదులు బ్యాంక్ రసీదులు అడిగేవారు లేదా తమ ఖాతాలో బదిలీ చేయమనేవారు.
- అడిగినప్పుడు బ్యాంక్ తమకు స్వచ్ఛమైన బంగారం ఇస్తుందని వ్యాపారులకు నమ్మకం ఉండేది. బ్యాంక్‌లో జమ చేసిన మొత్తం కొత్త రకం డబ్బుగా మారేది.
- ప్రజలు బ్యాంకుల్లో దాచుకునే డబ్బును 'జమ' అంటారు.

**వాణిజ్య బ్యాంకులు - డిపాజిట్ల రకాలు**

- వాణిజ్య లావాదేవీలను నిర్వహించేది బ్యాంకింగ్. దీనిలో ప్రజల దగ్గర నుంచి జమ చేసుకుంటారు. ఈ డబ్బును ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి బదిలీ చేయవచ్చు.
- వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రైతులకు బ్యాంకులు అప్పులిస్తాయి. ఇటువంటి బ్యాంకులను వాణిజ్య బ్యాంకులంటారు. ఇవి రెండు పనులు ప్రధానంగా చేస్తాయి.
  1. డబ్బు జమలు (డిపాజిట్లు)
  2. అప్పులు

**బ్యాంకులో 'డబ్బు జమ' చేయడంలో గల విధానాలు**

**ఎ. పొదుపు ఖాతా (సేవింగ్స్ ఖాతా)**

- పొదుపు ఖాతాపై కొంత వడ్డీ లభిస్తుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బు తీసుకోవచ్చు.
- 'అడిగినప్పుడు డబ్బు తిరిగి చెల్లించబడుతుంది' అని బ్యాంక్ హామీ ఇస్తుంది.

**బి. ప్రాథమిక పొదుపు ఖాతా (బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్ - BSBDA)**

- ఉచితంగా ఖాతా తెరవవచ్చు. ఒక నెలలో ఎన్నిసార్లయినా జమ (డిపాజిట్) చేయవచ్చు.
- ఈ ఖాతాలో ఎటువంటి నగదు నిల్వలు అవసరం లేదు.
- ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్ (ఎటీఎం)తో సహా గరిష్ఠంగా నాలుగుసార్లు మాత్రమే నగదు ఉపసంహరణ చేసుకునే అవకాశముంటుంది.
- నగదు తీసుకొని, డిపాజిట్ చేయడం, ఎలక్ట్రానిక్ చెల్లింపు మార్గాలు, చెక్‌లతో వచ్చిన సొమ్ము జమ చేయడం వంటి సేవలు పొందవచ్చు.

**ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (PMJDY)**

- కేంద్రప్రభుత్వం ఈ స్కీమ్‌ను 2014, ఆగస్టులో ప్రారంభించింది. దేశ ప్రజలందరూ జీరో బ్యాలెన్స్‌తో బ్యాంక్‌లో ఖాతాలు తెరిచేలా సదుపాయం కల్పించారు.
- ఈ పథకం కింద ప్రభుత్వం లక్ష రూపాయల వరకు ప్రమాద బీమాను రూపే కార్డు ద్వారా, ఓవర్ డ్రాఫ్టింగ్ సౌకర్యం వంటి సదుపాయాన్ని అందిస్తుంది.

**సి. చిన్న ఖాతా (స్మాల్ అకౌంట్)**

- ప్రాథమిక పొదుపు ఖాతా సులభం చేసిన కేవైసీ (KYC) షరతులతో తెరిస్తే, ఇది చిన్న ఖాతాగా కూడా పరిగణిస్తారు.
- చిన్న ఖాతాకు కింది షరతులు వర్తిస్తాయి

1. మొత్తం జమ ఒక సంవత్సరంలో లక్షరూపాయల కంటే ఎక్కువ ఉండకూడదు.
2. ఏ సమయంలో కూడా కనీస నిల్వ రూ. 50 వేలకు మించి ఉండరాదు.
3. నగదు రూపంలో కానీ, ఇతర బదిలీల రూపంలో గానీ తీసుకున్న మొత్తం ఒక నెలలో పదివేల రూపాయలు మించి ఉండకూడదు.

- చిన్న ఖాతాలు మొదట అమలులో ఉంటాయి. తర్వాత ఖాతాదారు అధికారికంగా సమ్మతించిన పత్రాల కోసం దరఖాస్తు చేసినట్లు రుజువు చూపిస్తే మరో 12 నెలలు పొడిగించవచ్చు.

**డి. మైనర్ల కోసం బ్యాంక్ ఖాతాలు**

- ఏ వయస్సులోనున్న మైనరైనా అతడు/ఆమె సహజ సంరక్షకుని లేదా చట్టం నియమించిన సంరక్షకుని ద్వారా పొదుపు / రికరింగ్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా సమర్పించవచ్చు.
- బ్యాంక్‌లో అమలులో ఉన్న నష్ట నివారణ వ్యవస్థ ఆధారంగా పది సంవత్సరాలు దాటిన మైనర్లు సొంతంగా పొదుపు ఖాతాలు తెరిచి లావాదేవీల నిర్వహణకు అనుమతించవచ్చు.
- కానీ ఈ మైనర్ల ఖాతాల నుంచి నిల్వకు మించి సొమ్ము తీసుకోనీయరాదు. ఖాతా ఎల్లప్పుడూ జమలోనే ఉండాలి.

**కరెంటు ఖాతా లక్షణాలు**

- ఖాతా నుంచి ఎన్నిసార్లయినా డబ్బులు తీసుకోవచ్చు. జమ చేయవచ్చు. వీటిపై పరిమితి ఏదీ లేదు.
- ఖాతాలో ఉన్న మొత్తంపై ఎటువంటి వడ్డీని బ్యాంక్ చెల్లించదు.
- ఖాతా కలిగినవారి నుంచి బ్యాంక్ అదనంగా సేవా రుసుము వసూలు చేస్తుంది.
- చెక్కు ద్వారా లావాదేవీలు నిర్వహించవచ్చు. పెద్ద మొత్తం నగదుతో వ్యవహరించాల్సిన ప్రమాదం లేదు.
- కరెంట్ ఖాతా సేవలు అవసరమైనవారు - పెద్ద వ్యాపారవేత్తలు, పెద్ద పారిశ్రామికవేత్తలు, పెద్ద వ్యాపార సంస్థలు.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

- ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా టర్మ్ డిపాజిట్ అంటే బ్యాంక్‌లో జమచేసిన డబ్బు ఒక నిర్ణీత కాలం వరకు తిరిగి తీసుకొనే అవకాశం ఉండదు.
- ఈ డిపాజిట్లపై అధిక వడ్డీ లభిస్తుంది. ముందుగానే రద్దు చేసుకుంటే వడ్డీరేటును తగ్గిస్తుంది.

**రికరింగ్ డిపాజిట్లు**

- ప్రతినెల కొంత నిర్ణీత మొత్తం బ్యాంక్‌లో కొంతకాలం పాటు బ్యాంక్‌లో డిపాజిట్ చేయవచ్చు.
- నిర్ణీత కాల పరిమితి తరువాత చెల్లించిన మొత్తంతో పాటు కొంత వడ్డీని కలిపి బ్యాంక్ చెల్లిస్తుంది. ఈ విధానాన్ని రికరింగ్ డిపాజిట్ ఖాతా అని అంటారు.
- రికరింగ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల మీద ఇచ్చే వడ్డీ కంటే ఎక్కువ.

**అప్పులు**

- బ్యాంకులు ప్రజల నుంచి డబ్బును డిపాజిట్ల రూపంలో సేకరించి తిరిగి అవసరమైన వారికి అప్పులిస్తాయి. ప్రజలకు చెల్లించే వడ్డీ, ప్రజల నుంచి వసూలు చేసే వడ్డీ మధ్య గల తేడానే బ్యాంకులకు ఆదాయం.
- ప్రజలు పొదుపు చేసిన డబ్బు జమల రూపంలో బ్యాంకులకు చేరుతుంది. వీరికి బ్యాంకులు వడ్డీ చెల్లిస్తాయి.
- కోరినప్పుడు బ్యాంకు తిరిగి చెల్లిస్తుంది అనే నమ్మకమున్నంత వరకు డబ్బు జమచేసిన వారు తిరిగి తీసుకోవాలనుకోరు.
- బ్యాంకులు తమకు జమ అయిన డబ్బులో కొంత భాగాన్ని వివిధ రుణాల రూపంలో అవసరమైన ప్రజలకిస్తాయి.
- రుణాలపై వడ్డీని వసూలు చేస్తాయి. బ్యాంకులు జమలపై చెల్లించే వడ్డీ కంటే రుణాలపై వసూలుచేసే వడ్డీ అధికంగా ఉంటుంది.
- రుణాలను తిరిగి నెలనెలా ఈఎంఐ రూపంలో చెల్లిస్తారు.
- బ్యాంకులు జమ అయిన డబ్బులో కొంత భాగం తమ వద్దే నగదుగా ఉంచుకునే ఈ భాగాన్నే నగదు నిల్వ నిష్పత్తి (సీఆర్ఆర్) అంటారు.
- స్వయం సహాయక సంఘం (SHG) సభ్యులకు బ్యాంకులు ఎటువంటి హామీలు లేకుండా అప్పు ఇస్తుంది.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

**విద్య, ఉద్యోగ సమాచారం**

## యూపీఎస్సీ..

**కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది ఖాళీల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 230
- **పోస్టులు:** డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, స్పెషలిస్ట్ తదితరాలు
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://www.upsconline.nic.in

## స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులు

**సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజెబిలిటీస్ (దివ్యాంగజన్)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డీఈడీ, బీఈడీ, ఎంఈడీ, పీజీడీఈఐ తదితరాలు
- **కోర్సులు ఆఫర్ చేసే క్యాంపస్‌లు:** సికింద్రాబాద్, నోయిడా, కోల్‌కతా, నవీ ముంబై, నెల్లూరు, దావనగెరె రాజానందగావ్
- **అర్హతలు,** దరఖాస్తు, చివరితేదీ తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.niepid.nic.in

## ఐఐఎంఆర్‌లో...

**హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 2
- **పోస్టులు:** రీసెర్చ్ మేనేజర్, రీసెర్చ్ అసోసియేట్
- **అర్హతలు,** ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://millets.res.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- టెట్/డీఎస్సీ: సైకాలజీ, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మూడంకెల అతిపెద్ద, అతిచిన్న సంఖ్యల మొత్తం?

డీఎస్సీ
(టెట్/ఎస్‌జీటీ)
మ్యాథమెటిక్స్



1. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
   ఎ. సంఖ్యలోని ఒక అంకె విలువ దాని స్థానంపై ఆధారపడి ఉండే విలువను స్థాన విలువ అంటారు
   బి. 238లో 3 స్థాన విలువ 30
   ఎ) (ఎ), (బి) సత్యం, (బి) (ఎ) కు సరైన వివరణ
   బి) (ఎ), (బి) సత్యం, (ఎ) (బి) కు సరైన వివరణ
   సి) (ఎ) సత్యం (బి) అసత్యం, (ఎ) అనేది (బి)కు సరైన వివరణ
   డి) (ఎ) సత్యం (బి) అసత్యం, (బి) (ఎ)కు సరైన వివరణ
2. **ఒక సంఖ్యలోని ఏ అంకె స్థాన, సహజ విలువలు ప్రతిస్థానంలో సమానంగా ఉంటాయి?**
   ఎ) 0
   బి) సంకలన తత్సమాంశం
   సి) -1, 1ల మధ్య ఉండే పూర్ణ సంఖ్య
   డి) పైవన్నీ
3. **3870 విస్తరణ రూపం?**
   ఎ) 3000 + 80 + 7
   బి) 3000 + 800 + 7
   సి) 3000 + 800 + 70
   డి) 300 + 80 + 7
4. **2, 6, 8, 4 అంకెలను ఉపయోగించి వీలైనన్ని 4 అంకెల సంఖ్యలు ఎన్ని చేయవచ్చు?**
   ఎ) 24 బి) 12 సి) 8 డి) 4
5. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
   ఎ. ఆరోహణ క్రమం - 567, 3207, 4356, 9075
   బి. చిన్న సంఖ్య నుంచి పెద్ద సంఖ్య క్రమంలో ఉంటే ఆ క్రమాన్ని ఆరోహణ క్రమం అంటారు
   ఎ) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
   బి) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
   సి) ఎ సత్యం, బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
   డి) ఎ సత్యం, బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
6. **2768 అనే సంఖ్యలో 7 స్థాన విలువ సహజ విలువల భేదంలోని అంకెల మొత్తం?**
   ఎ) 693 బి) 707
   సి) 18 డి) 9
7. **1, 1, 9, 9 అనే అంకెలను ఉపయోగించి ఎన్ని విభిన్న 4 అంకెల సంఖ్యలను రాయవచ్చు?**
   ఎ) 24 బి) 12
   సి) 8 డి) 6
8. **3, 7, 5, 9 అనే అంకెలను ఉపయోగించి రాసిన అతి పెద్ద సంఖ్య, అతి చిన్న సంఖ్యల భేదం?**
   ఎ) కాప్రేకర్ స్థిరాంకం
   బి) రామానుజన్ సంఖ్య
   సి) 6174 డి) ఎ, సి
9. **45 కి 50 సంఖ్యల తర్వాత వచ్చే సంఖ్య?**
   ఎ) 94 బి) 95
   సి) 96 డి) 97
10. **ఒక టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు మొదటి రోజు 216 పరుగులు చేసింది. రెండో రోజు మొదటి రోజు కంటే 172 పరుగులు ఎక్కువ చేసింది. అయిన రెండు రోజుల్లో చేసిన పరుగుల మొత్తంలోని పదుల స్థానంలోని అంకె?**
    ఎ) 0 బి) 1 సి) 4 డి) 6
11. **మూడంకెల అతిపెద్ద సంఖ్య, రెండంకెల అతిపెద్ద సంఖ్యల మొత్తం అంకమూలం?**
    ఎ) 1098 బి) 18
    సి) 9 డి) 8
12. **మూడంకెల అతిపెద్ద సంఖ్య, మూడంకెల అతిచిన్న సంఖ్యల మొత్తం?**
    ఎ) 1099
    బి) 1100 పూర్వ భాగం
    సి) 1000+90+9 డి) అన్నీ
13. **ఒక చెట్టుపై 247 పక్షులు కూర్చున్నాయి. వాటిలో 42 ఎగిరిపోయాయి. ఇప్పుడు చెట్టుపై మిగిలి ఉన్న పక్షులను సూచించి సంఖ్యలోని వందల స్థాన విలువకు, ఒకట్ల స్థాన విలువల భేదం?**
    ఎ) 205 బి) 195
    సి) 190 డి) 3
14. **మొత్తం 679 రావడానికి 425కు కలపాల్సిన సంఖ్యలోని పదుల స్థానంలోని అంకె?**
    ఎ) 254 బి) 50
    సి) 5 డి) 4
15. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
    ఎ. ఒక పాఠశాలలో 432 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో 245 మంది బాలికలు ఉంటే బాలుర సంఖ్యలోని వందల స్థానంలో ఉండే అంకె '1'
    బి. వహీదా వయస్సు 44 సం.లు కుమార్తె కరీమా వయస్సు ఆమె వయస్సు కంటే 21 సం.లు తక్కువ. కరీమా వయస్సు 9వ ప్రధాన సంఖ్య
    3. 375కు దగ్గరగా ఉన్న 100=400
    ఎ) 1 బి) 2
    సి) 1, 2 డి) 1, 2, 3
16. **రెండు 13 అంకెల సంఖ్యలను గుణించి 28 సెకన్లలో సమాధానం చెప్పింది?**
    ఎ) రామానుజన్ బి) కాప్రేకర్
    సి) శకుంతలా దేవి
    డి) పీసీ మహలనోబిస్
17. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
    ఎ. గుణ్యం x గుణకం = లబ్ధం
    బి. 16 x 3 = 48లో గుణకం = 3
    ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
    బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
    సి) ఎ సత్యం, బి అసత్యం
    డి) ఎ అసత్యం, బి సత్యం
18. **కింది వాటిలో సత్యమైనవి గుర్తించండి.**
    ఎ. పునరావృత సంకలనాన్ని గుణకారం అంటారు
    బి. ఒక ప్యాకెట్‌లో 17 కొవ్వొత్తులు ఉన్నాయి. అలాంటి 4 ప్యాకెట్లలో ఉండే కొవ్వొత్తుల సంఖ్య అంకమూలం 5
    ఎ) ఎ బి) బి
    సి) ఎ, బి డి) ఏదీకాదు
19. **18 X13 సాధనలోని సోపానాలను సరైన క్రమంలో అమర్చండి.**
    1. 234
    2. (10+8) x (10+3)
    3. 100+80+30+24
    4. 10x10+10x8+3x10+3x8
    ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4, 1
    సి) 2, 4, 1, 3 డి) 2, 4, 3, 1
20. **ఒక గ్రంథాలయంలో ఒక కప్‌బోర్డ్‌లో 63 పుస్తకాల చొప్పున 48 కబోర్డుల్లో ఉండే మొత్తం పుస్తకాల సంఖ్య?**
    ఎ) 3024 బి) 2024
    సి) 1024 డి) 726
21. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
    ఎ. ఏదైనా ఒక సంఖ్యను 100తో గుణించినప్పుడు దాని ఫలితం ఆ సంఖ్య పక్కన రెండు సున్నాలు చేర్చడంతో వస్తుంది
    బి. 42x19 పదుల స్థానంలో 9 అనే అంకె ఉంది
    సి. ఒక నెక్లెస్‌లో 36 పూసలు ఉన్నాయి. 13 నెక్లెస్‌లలో 468 పూసలు ఉన్నాయి.
    ఎ) ఎ, బి బి) బి, సి
    సి) ఎ, సి డి) ఎ, బి, సి
22. **కింది వాటిలో సత్యమైనవి గుర్తించండి.**
    1. పునరావృత తీసివేతను భాగాహారం అంటారు
    2. 6x2=12 భాగాహార రూపం 12/2 =6
    3. ఏదైనా సంఖ్యను 1 చేత భాగిస్తే అదే సంఖ్య భాగఫలంగా వస్తుంది
    4. ఏదైనా సంఖ్యను అదే సంఖ్యతో భాగిస్తే అదేసంఖ్య భాగఫలంగా వస్తుంది
    ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
    సి) 1, 3, 4 డి) 2, 3, 4
23. **24/4 =6కు నిత్య జీవితంలో ఒక సంబంధాన్ని గుర్తించండి.**
    ఎ) 24 పండ్లను 6 మందికి సమానంగా పంచితే ఒక్కొక్కరికీ 4 వస్తాయి
    బి) 24 పండ్లను 4 మందికి సమానంగా పంచితే ఒక్కొక్కరికీ 6 వస్తాయి
    సి) 4 పండ్లను 24 మందికి పంచగా ఒక్కొక్కరికీ 6 వస్తాయి
    డి) ఏదీకాదు
24. **హరీష్ దగ్గర 98 మొక్కలు ఉన్నాయి. అతను 6 పాఠశాలలకు సమానంగా పంపిణీ చేయాలనుకుంటున్నాడు. ప్రతి పాఠశాలకు ఎన్ని మొక్కలు లభిస్తాయి. దాన్ని కనుగొనడానికి ఉపయోగించాల్సిన పరిక్రియ?**
    ఎ) సంకలనం బి) గుణకారం
    సి) భాగాహారం డి) అన్నీ
25. **ఒక పాఠశాలలో 65 మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయుడు వారిని 8 వరుసల్లో నిలబెట్టాడు. అయితే మిగిలిన విద్యార్థుల సంఖ్య?**
    ఎ) 0 బి) 1 సి) 8 డి) 64
26. **ఒక పాఠశాలలో 695 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక బెంచీలో ఐదుగురు విద్యార్థులు కూర్చోగలిగితే ఎన్ని బెంచీలు అవసరం?**
    ఎ) 139 బి) 138
    సి) 137 డి) 135
27. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
    ఎ. 648 అనేది సరిసంఖ్య
    బి. 2 చేత నిశ్శేషంగా భాగించబడే సంఖ్యను సరిసంఖ్య అంటారు
    ఎ) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కి సరైన వివరణ
    బి) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
    సి) ఎ అసత్యం బి సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
    డి) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
28. **860 నుంచి 900 వరకు ఎన్ని బేసి సంఖ్యలు ఉంటాయి?**
    ఎ) 40 బి) 21
    సి) 20 డి) 19
29. **రెండు సంఖ్యల లబ్ధం 168 వాటిలో ఒకటి 4 అయితే రెండో సంఖ్య?**
    ఎ) 168 బి) 42
    సి) 7కు 6వ గుణిజం డి) బి, సి
30. **సగంలో సగాన్ని కింది వాటిలో దేనితో సూచిస్తాం?**
    ఎ) 1/2 బి) 1/4
    సి) 1/8 డి) 1/16

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1. బి | 2. డి | 3. సి | 4. ఎ |
| 5. ఎ | 6. సి | 7. డి | 8. డి |
| 9. బి | 10. ఎ | 11. సి | 12. డి |
| 13. బి | 14. సి | 15. డి | 16. సి |
| 17. ఎ | 18. సి | 19. డి | 20. ఎ |
| 21. డి | 22. బి | 23. బి | 24. సి |
| 25. బి | 26. ఎ | 27. బి | 28. సి |
| 29. డి | 30. బి | | |

బీవీ రమణ, డైరెక్టర్,
ఏకేఆర్ స్టడీసర్కిల్,
వికారాబాద్



**ముఖ్యమైన ప్రశ్నలకు వివరణలు**

6) 7 స్థాన విలువ = 7x100=700
   7 సహజ విలువ =7
   భేదం = 700-7 = 693
7) 6 విధాలుగా రాయవచ్చు
   1199, 9119, 9911, 1919, 9191, 1991
8) 3, 7, 5, 9 అనే అంకెలను ఉపయోగించి రాయగలిగే
   అతి పెద్ద సంఖ్య = 9753
   అతి చిన్న సంఖ్య = 3579
   భేదం = 9753-3579
   = 6174
   6174 ను కాప్రేకర్ స్థిరాంకం అంటారు. మహారాష్ట్రకు చెందిన దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్ 6174 ప్రత్యేక స్వభావాన్ని వివరించాడు.
   కాప్రేకర్ స్థిరాంకాన్ని పోలిన మూడంకెల సంఖ్య 495
10) మొదటి రోజు చేసిన పరుగులు = 216
    రెండో రోజు = 388
    రెండు రోజుల్లో చేసిన పరుగుల మొత్తం = 216+388 = 604
    పదుల స్థానంలో ఉన్న అంకె = 0
11) 999+99 = 1098
    అంకమూలం = 1+0+9+8
    = 18
    = (1+8)9
12) మూడంకెల అతిపెద్ద సంఖ్య = 999
    మూడంకెల అతిచిన్న సంఖ్య = 100
    మొత్తం = 1099
    1100 పూర్వగామి = 1099
    1099 విస్తరణ రూపం = 1000+90+9
13. చెట్లుపై మిగిలి ఉన్న పక్షులు
    = 247-42 = 205
    వందల స్థాన విలువ = 200
    ఒకట్ల స్థాన విలువ = 5
    భేదం = 200-5
    = 195
14) 425+(254) = 679
    పదుల స్థానంలోని అంకె = 5
15) 1. బాలుర సంఖ్య = 432-245
    = 187
    వందల స్థానంలోని అంకె = 1
    2. కరీమా వయస్సు = 44-2
    = 23
    ఇది 9వ ప్రధాన సంఖ్య
    3. 375కు దగ్గరగా ఉన్న 100 = 400
18) ఎ. పునరావృత సంకలనానికి గుణకారం అని పునరావృత వ్యవకలనానికి భాగాహారం అని అంటారు.
    బి. కొవ్వొత్తుల సంఖ్య = 4x17 = 68
    అంక మూలం = 6+8 = 14
    = 1+4
    = 5
20) మొత్తం పుస్తకాల సంఖ్య = 63x48
    = 3024
28) 861, 863, 865...........899
    బేసి సంఖ్యల సంఖ్య = (చివరి సంఖ్య - మొదటి సంఖ్య/ భేదం) +1
    = (899-861/2)+1
    = 38/2 +1
    = 19+1
    = 20
29) రెండవ సంఖ్య = 168/4
    = 42
    42 అనేది 7కు 6వ గుణకము కూడా అవుతుంది.